క్లుప్తంగా

సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ కవిత లేఖ రాయడం విడ్డూరం

అర్వపల్లి : జీహెచ్‌ఎంసీ టెండర్లు పారదర్శకంగా లేవంటూ ఎమ్మెల్సీ కవిత సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాయడం విడ్డూరంగా ఉందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ బోయనపల్లి రేఖ విమర్శించారు. సోమవారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. లిక్కర్ కేసులో పేరు ఉన్న కవిత లేఖ రాయడం ఏమిటని ప్రశ్నించారు. లిక్కర్ కేసులో ఆమె పాత్ర ఏమిటో మొదట స్పష్టం చేయాలన్నారు. కాళేశ్వరంతో పాటు ప్రతి పథకంలో బీఆర్‌ఎస్ అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. జీఎంహెచ్‌ఎంసీ టెండర్లపై మాట్లాడే అర్హత ఆమెకు లేదన్నారు. ప్రశ్నించడం తప్పు కాదని, కానీ ప్రశ్నించే ముందు ఆమె ఆత్మపరిశీలన చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

చెత్త, వ్యర్థాల నిర్వహణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో అధిక చెత్తను ఉత్పత్తి చేస్తున్న డీమార్ట్, తిరుమల గ్రాండ్ హోటల్‌లను సోమవారం మున్సిపల్ శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా చెత్త, వ్యర్థాల నిర్వహణపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

నాగారం : ఫణిగిరి గ్రామానికి చెందిన బొబ్బలి కృష్ణ కుమార్తె బొబ్బలి మనీషా కంటి సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి బొబ్బలి మనీషా కంటి ఆపరేషన్ కోసం రూ.2.50లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధితురాలి తండ్రి బొబ్బలి కృష్ణకు ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి, పానగంటి నర్సింహారెడ్డి, కల్లెట్లపల్లి రమేష్, బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


జీలుగ విత్తనాలను తీసుకెళ్లాలి

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురంలోని పీఏసీఎస్‌లో 40 బస్తాల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు తీసుకెళ్లాలని సీఈఓ ఊర సత్యనారాయణ తెలిపారు. సబ్సిడీ పోను 30కిలోల బస్తా రూ.2,138 ధర ఉంటుందని చెప్పారు. అవసరమైన రైతులు తీసుకెళ్లాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన గోదాల అనంత్ తల్లి వీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో అనంత్ చిన్ననాటి స్నేహితులు తమవంతు సాయంగా సోమవారం రూ.9వేల ఆర్థికసాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు వెన్నమల్ల రాము, అడెపు కృష్ణ, బి.శ్యాంసుందర్, ఆర్.సుధాకర్‌రెడ్డి, బి.జనార్దనాచారి, కె.ధర్మాజీ, పి.నర్సింహ, టి.నరేష్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యవర్గం ఎన్నిక



నాగారంబంగ్లాలో నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

నాగారం : భారతీయ జనతాపార్టీ నాగారం మండల నూతన కార్యవర్గాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం కర్ణాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల కన్వీనర్‌గా ఎల్లాచారి, ఉపాధ్యక్షులుగా నర్సింగ వెంకన్న, బొల్లెట్ల సురేష్, బి.కిరణ్, ప్రధాన కార్యదర్శులుగా వీరభద్రయ్య, పడమటింటి గిరిప్రసాద్, కార్యదర్శులుగా మంగపండ్ల కొమిరెల్లి, పేరాల చింటు, నోముల యాకు, కొత్తోజు ఎల్లాచారి, కోకన్వీనర్‌గా కన్నెబోయిన బుచ్చిబాబు, కోశాధికారిగా నీలం లింగయ్య, సభ్యులుగా కన్నెబోయిన భాగ్యమ్మ, అంజయ్య, వీరబ్రహ్మచారి, గణేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ నర్సయ్య, మండల అధ్యక్షుడు కుంభం కర్ణాకర్, మొల్కపురి చిరంజీవి, వంగూరి మహేష్, బాషబోయిన యాదగిరి, బట్టు సోమేష్, వంగూరి వీరేష్, పచ్చిపాల శంకర్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సదస్సులు



తిరుమలగిరిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, అధికారులు



పెన్‌పహాడ్ : భక్తాళాపురంలో..



అర్వపల్లి : కొమ్మాలలో..

పెన్‌పహాడ్ : భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ లాలు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని భక్తాళాపురం, సింగారెడ్డిపాలెం గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భక్తాళాపురంలో 88, సింగారెడ్డిపాలెంలో 94 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాధా, ఆర్‌ఐలు రంజిత్‌రెడ్డి, అజీజా, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేష్ కోరారు. సోమవారం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, కందుకూరి లక్ష్మయ్య, కొమురమల్లు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల, కేసారం గ్రామాల్లో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతుల నుంచి 56 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. శ్రీకాంత్, గిర్దావర్‌లు ఆర్. జలేందర్‌రావు, పాటి వెంకట్‌రెడ్డి, పెరుమాళ్ల ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తోందని ఇన్‌చార్జ్ తహసీల్దార్ కంఠమయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్ననెమిల, కుక్కడం గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. చిన్ననెమిల నుంచి 153, కుక్కడం గ్రామం నుంచి 244 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

చివ్వెంల : రైతుల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ ప్రకాష్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాశ్యానాయక్‌తండా, వట్టిఖమ్మంపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు శ్రావణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దయానందం అన్నారు. సోమవారం వెంపటి, గొట్టిపర్తి గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులలో పాల్గొని మాట్లాడారు. భూభారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. వెంపటిలో 252, గొట్టిపర్తిలో 111 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ జోహార్, శ్రవణ్, మహేశ్, రాము, తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల : కుక్కడంలో..



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..



తుంగతుర్తి : వెంపటిలో..

గ్రామసభలపై పట్టింపేదీ..

- ప్రజల భాగస్వామ్యం లేకుండానే నిర్వహణ
- అధికారుల పర్యవేక్షణ కరువు



వాల్యతండాలోని గ్రామ పంచాయతీ కార్యాలయం

చివ్వెంల : ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామసభలు తూతూ మంత్రంగా సాగుతున్నాయి. గ్రామ పంచాయతీల్లో గ్రామసభలకు అధికారులు హాజరయ్యారా, సంతకాలు పెట్టారా అన్నట్లుగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే గ్రామసభలపై ప్రజల్లో అవగాహన కల్పించకపోవడంతో సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరు, లబ్ధిదారుల ఎంపిక, నమోదు వివరాలను సభల ద్వారా వివరించాలి. ఇంతటి ప్రాధాన్యం ఉన్న గ్రామసభలు ఆయా గ్రామాల్లో నామమాత్రంగా సాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి.

నిబంధనలు పాటిస్తే ఎంతో ప్రయోజనం..

- గ్రామసభ తేదీని ఒకరోజు ముందుగానే పంచాయతీతోపాటు, అనుబంధ గ్రామాల్లో కార్యదర్శులు సిబ్బందితో దండోరా వేయించాలి.
- వివిధ శాఖల అధికారులు, గ్రామ జనాభాలో సుమారు 20 శాతం మంది గ్రామసభకు హాజరయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- మూడు నెలలకోసారి కార్యదర్శులు పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలి. సభకు హాజరయ్యే అధికారులు గ్రామంలోని సమస్యలను నమోదు చేసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలి. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన ఉన్నందువల్ల సభలను పంచాయతీ కార్యదర్శులే నిర్వహిస్తున్నారు.
- పంచాయతీ ఆదాయ వ్యయాలపై నివేదికలను కార్యదర్శులు చదివి వినిపిస్తారు. కానీ ఆయా నిబంధనలు ఎక్కడా అమలు కావడంలేదు.

ప్రజల భాగస్వామ్యం ముఖ్యం

గ్రామసభలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం. సభల నిర్వహణపై కార్యదర్శులు గ్రామాల్లో దండోరా వేయిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ప్రజలు సభకు స్వచ్ఛందంగా హాజరుకావాలి. గ్రామసభల నిబంధనలను తప్పక పాటించాలి. ఈ గ్రామ సభల ద్వారా అధికారులు సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తారు.

- సీహెచ్.సంతోష్ కుమార్, ఎంపీడీఓ

ఫర్టిలైజర్స్ దుకాణాల డీలర్లకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏడీఏ రమేష్‌బాబు

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలోని రైతువేదికలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల చట్టంపై వ్యవసాయ సహాయ సంచాలకుడు (ఏడీఏ) ఎల్.రమేష్‌బాబు సోమవారం డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని అన్నారు. డీలర్లు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను విక్రయించేటప్పుడు చట్టపరమైన నిబంధనలు, విధివిధానాలు పాటించాలని సూచించారు. డీలర్లు విత్తన నాణ్యత, గడువు తేదీల నిర్వహణ చూసుకోవాలన్నారు. స్టాక్ బోర్డుపై ధరల ప్రదర్శన, ఎరువుల నిల్వల వివరాలు ప్రదర్శించాలని తెలిపారు. అలాగే రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయిరాజ్, శ్వేత, శ్రీనివాస్, ఆయా గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

అర్వపల్లి : ఉయ్యాలవాడ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్లు నిర్మించుకోకుండా వారి పేర బిల్లులు డ్రా చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం సూర్యాపేటలో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో కొంత మందికి మరుగుదొడ్లు మంజూరు కాగా వారు నిర్మించుకోకున్నా వారి పేరున సంబంధిత అధికారులు బిల్లులు డ్రా చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పిట్టల రాంబాబు, ధనమ్మ, మంగమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు శాస్త్రవేత్తలతో ముఖాముఖి

అర్వపల్లి : వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రామన్నగూడెం రైతువేదికలో మంగళవారం శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని ఏఓ పి.గణేష్ సోమవారం తెలిపారు. రైతులకు వివిధ అంశాలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారని చెప్పారు.

ముందస్తు అరెస్టు

పెన్‌పహాడ్ : ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని జిల్లా కేంద్రంలో వామపక్ష, ప్రజాసంఘాలు రాస్తారోకోకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో మండలంలోని విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ గోపికృష్ణ సోమవారం తెలిపారు. మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్, టీఆర్ వీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు బంటు సందీప్‌లను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే నిరసన ర్యాలీకి వెళ్తున్న జన సేవా సమితి (జేఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్ యాదవ్, తెలంగాణ స్టూడెంట్ పరిషత్ (టీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు భారి అశోక్‌లను సోమవారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే అన్ని జాబ్ నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వైద్యారోగ్య శాఖలో దందాను అరికట్టాలి

సూర్యాపేట : జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్ల పేరుతో జరుగుతున్న దందాను అరికట్టాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కట్ల రమాశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో గత కొంతకాలంగా అవినీతి కథనాలు వినిపిస్తున్నాయని, మండల ఆఫీసర్లుగా ఉండాల్సిన డాక్టర్లు పలు ప్రోగ్రాములకు జిల్లా అధికారిగా డిప్యూటేషన్‌లో చలామణి అవుతున్నారని తెలిపారు. గత కొన్నేళ్లుగా వైద్యశాఖ ఉద్యోగులు అధికార పార్టీ నాయకులతో, క్యాంపు కార్యాలయంలో తిరుగుతూ అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పేట వైద్యారోగ్యశాఖలో అన్ని రకాల డిప్యూటేషన్లను రద్దు చేయాలన్నారు. అవినీతికి పాల్పడ్డ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు జన సమితి జిల్లా అధ్యక్షుడు కొల్లు కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి గోపి, బొమ్మగాని వినయ్‌గౌడ్, సుమన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



తుంగతుర్తిలో కంటిపరీక్షలు చేస్తున్న వైద్యులు

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ వైస్ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 30 మందికి అద్దాలు ఉచితంగా అందజేశారు. అలాగే 35 మందికి ఆపరేషన్ అవసరం ఉండగా సూర్యాపేటకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, సంతోష్, పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు సంతోష్, కాసం మల్లయ్య, సుభాష్, శ్రీనివాస్, పులుసు వెంకన్న, వీరబోయిన రాములు, కేదారి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై పోలీస్ కళాజాత



మాట్లాడుతున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు

తిరుమలగిరి : సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులు, రోడ్డు ప్రమాదాల నివారణపై జలాల్‌పురంలో సోమవారం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ ఎస్‌ఐ సీహెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు గ్రామాల్లో పోలీస్ ప్రజాభరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించడానికే పోలీసులు ఉన్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామాంజనేయులు, ఫరీద్, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, కృష్ణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న గంగదేవమ్మ ఉత్సవాలు



గంపలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లిలో గంగదేవమ్మ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున గంపలు, బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఆ తర్వాత గంగదేవమ్మ కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరిపారు. ఈ సందర్భంగా మహిళలు గంపలు, బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం పారువేట ఉత్సవం జరగనుంది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీపీఐ మహాసభలు విజయవంతం

సూర్యాపేట అర్బన్ : జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీపీఐ జిల్లా మహాసభను విజయవంతం చేసిన వారికి సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మహాసభల్లో మూడోసారి తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీకి, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

అక్రమ అరెస్టులు చేయడం సరికాదు

సూర్యాపేట అర్బన్: అక్రమ అరెస్టులు సరికాదని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. సోమవారం సంఘం కార్యాలయంలో మాట్లాడారు. భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ సూర్యాపేటకు వస్తున్న సందర్భంగా ముందు జాగ్రత్త పేరుతో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి శివకుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అఖిల్ కుమార్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు.

విద్యార్థులకు బీ5జీ టెక్నాలజీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్ కృష్ణ

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో బీ5జీ టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ మాట్లాడారు. కమ్యూనికేషన్ రంగంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. బీ5జీ టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రిన్సిపాల్ ముత్యాల రాజు మాట్లాడారు. తమ విద్యార్థులకు ఈ సెమినార్ ద్వారా కమ్యూనికేషన్ రంగంలో వస్తున్న కొత్త టెక్నాలజీపై మంచి అవగాహన వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగం ఇన్‌చార్జ్ హెచ్‌ఓడీ నాగరాజు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎస్.నాగేశ్వరరావు, టి.శ్రీనివాస్, సరిత, శివ శంకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం



మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేట : కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ సమీపంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీతోపాటు మంత్రివర్గ సభ్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సామాన్య కార్యకర్తలకు, నాయకులకు కుల, మతా లకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ ఉన్నతమైన పదవులను కట్టబెట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని కులాలు, మతాల వారికి సమానమైన ప్రాధాన్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, చింతమళ్ల రమేష్, లక్ష్మణ్ గౌడ్, కుంభం రాజేందర్, రుద్రంగి రవి, సిరివెళ్ల శబరి, ఆలేటి మాణిక్యం పాల్గొన్నారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



మాట్లాడుతున్న శాస్త్రవేత్త గోబీనాథ్

చివ్వెంల : రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ గోబీనాథ్, కేవీకే శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రీయంగా వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందవచ్చునని తెలిపారు. సేంద్రియ ఎరువులు వినియోగించాలని సూచించారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని తెలిపారు. పంట మార్పిడి, చెరువు మట్టి తోలకం, పచ్చిరొట్ట వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. వెంకటేశ్వర్లు, ఏఈఓలు ప్రియాంక, శైలజ, మానస, వెంకట్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య



అర్వపల్లి : రామన్నగూడెంలో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు



అర్వపల్లి : తిమ్మాపురంలో..

ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్య మైన విద్య అందుతుందని ఎంఈఓ ధారాసింగ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వనజ, ఉపాధ్యాయులు జగన్, చాదర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ పద్మ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లిదండ్రులు తమపిల్లలను చేర్పించాలని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిప్పలపల్లి ధర్మయ్య కోరారు. బడిబాటలో భాగంగా సోమవారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీరజ, వెంకన్న, వేమారెడ్డి, సుధారాణి, అంగన్‌వాడీ టీచర్ అనిరెడ్డి పుష్పావతి, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో బడిబాట..

అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్, పీఎస్‌ల ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు కుంభం ప్రభాకర్, జి.చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని మండల విద్యాధికారి బోయిని లింగయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని కర్విరాల కొత్తగూడెం, కొత్తగూడెం పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధీర్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్, రాకేష్, మహమ్మద్, ఆసరా పర్వీన్, నాగేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ శారద పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రభుత్వ బడులలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు పోగుల రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం చౌళ్లతండాలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచేత విద్యాబోధన అందుతుందని తెలిపారు. అదే విధంగా ఉచితంగా బుక్స్, యూనిఫామ్, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందుతాయని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి అధిక ఫీజులు చెల్లించి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురం శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, రాచకొండ ప్రభాకర్, గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్(ఎస్) : ప్రచారంలో పాల్గొన్న ఎంఈఓ



తుంగతుర్తి : కొత్తగూడెంలో..



మద్దిరాల : చౌళ్లతండాలో..